# గణితంపై పట్టు సాధించేలా బోధించాలి



శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, మే 16 : ప్రాథమిక గణిత శాస్త్రం పద్ధతులు, తార్కిక ఆలోచన పద్ధతులను కాన్సెప్ట్ వారీగా వెనుకబడిన విద్యార్థులకు బోధించి గణతంపై పట్టు సాధించేలా కృషిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర హైస్కూల్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ శిబిరాన్ని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మితో కలిసి సందర్శించారు. ముందుగా కలెక్టర్ గణిత శాస్త్రం లోటుపాట్లను ఉపాధ్యాయులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 450 మంది పదో తరగతి విద్యార్థులు ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఫెయిలయ్యారని గుర్తు చేశారు. విద్యార్థులు గణితశాస్త్రంలో తమ ప్రతిభను మెరుగుపర్చుకుంటే మిగతా అన్ని సబ్జెక్టుల్లో చురుకుగా ఉంటారని చెప్పారు. జిల్లాలో గణితశాస్త్ర అభివృద్ధి కోసం విద్యార్థులకు మెళకువలు నేర్పించుటకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి పదో తరగతిలో ఉతీర్ణులయ్యేందుకు తనవంతు సాయం చేస్తానని పేర్కొన్నారు. దాని కోసం ఉపాధ్యాయులు తగిన సమయం కేటాయించి విద్యార్థులకు గణితశాస్త్రంలో మెళకువలను నేర్పాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘనీ, పరీక్షల విభాగాధిపతి గణేశ్, జిల్లా సమన్వయకర్తలు శేఖర్, మహా నంది, యుగంధర్, సెంటర్ ఇన్‌చార్జిలు ఆనంద్, గురురాజు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ**

జిల్లాకేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మైనార్టీ అడ్మిషన్ పోస్టర్‌ను శుక్రవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి డీఎండబ్ల్యూవో అఫ్జలుద్దీన్, డీఐఈవో అంజయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులందరిని టీజీఎంఆర్‌ఐఎస్ వెబ్‌సైట్ www.tmries.telangana.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని లేదా నేరుగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. 5, 6, 7, 8, 9, ఇంటర్‌లో మైనార్టీ స్కూల్, కళాశాలలో అడ్మిషన్లు పొంది ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఈ ఏడాది విడుదలైన ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించిన మైనార్టీ కళాశాల విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎల్‌సీ కిరణ్మయి, ప్రిన్సిపాల్ హవీలారాణి, ఆనంద్‌బాబు, సౌమ్య, శ్రీధర్‌కుమార్ పాల్గొన్నారు.

**సీజనల్ వ్యాధుల నివారణపై శ్రద్ధ వహించాలి**

వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని జిల్లా అధికారులకు, ప్రభుత్వ వైద్యాధికారులకు, ప్రైవేట్ దవాఖాన వైద్యులు, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ పరీక్షా కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లకు జిల్లా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఉండే ప్రదేశాలను, మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని, పాత టైర్లు, పాత సీసాలు, కొబ్బరి కాయలు, డబ్బాల్లో నీటి నిల్వ లేకుండా చేయాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి శుక్రవారం పారిశుధ్య, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో డెంగీ రాపిడ్ టెస్టులు ఎక్కువగా చేయాలని, రాపిడ్ టెస్టు పాజిటివ్ వచ్చిన వారికి ఏలీసా టెస్టు కచ్చితంగా చేయడం, పాజిటివ్ కేసు వచ్చిన పరిసరాల్లో వ్యాధి కారకాలను గుర్తించి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జీజీహెచ్ సూపరింటెండెంట్ రంగారావు, చైతన్యగౌడ్, డాక్టర్ బండారి శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ పరిమళ, డాక్టర్ మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రైవేట్ దవాఖాన డాక్టర్లు, సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాల్లో తనిఖీలు

గోపాల్‌పేట, మే 16 : మండలంలోని మీ సేవ కేంద్రాలను శుక్రవారం మీ సేవ జిల్లా మేనేజర్ చంద్రకాంత్‌రెడ్డి తనిఖీ చేశారు. మీ సేవ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ సేవ కేంద్రాలు పర్మిషన్ ఉన్న చోట కాకుండా కొత్త లొకేషన్‌లో రన్ చేయకూడదని, మీ సేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేత



కడుకుంట్లలో క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేస్తున్న గ్రామ యూత్ నేతలు

వనపర్తి టౌన్, మే 16 : వనపర్తి మండలంలోని కడుకుంట్లలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న హాకీ క్రీడాకారులకు శుక్రవారం గ్రామ యూత్ నేతలు హాకీ స్టిక్స్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో హాకీ క్రీడాకారులకు సరిపడా హాకీ స్టిక్స్ లేవని తెలియడంతో వెంటనే 15మంది క్రీడాకారులకు 15 హాకీ స్టిక్కులు అందజేసినట్లు చెప్పారు. క్యాంప్ నిర్వహణకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా క్రీడాకారులకు ప్రోత్సహించడంతో వారు క్రీడల్లో మరింత నైపుణ్యాన్ని కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని ఫిజికల్ డైరెక్టర్ నిరంజన్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీకాంత్, తేజ, బన్ని, గోవర్ధన్, కృష్ణకుమార్, రాఘవేందర్, బంటి పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

I, **ABDUL ANWAR PASHA** S/o **ABDUL AZIZ MIYA,** Occ: Army Soldier, R/o, H.No: 3-40, Udandapur (V), Jadcherla Mandal, Mahabubnagar Dist., T.S., India. I above named Indi is hereby submitted that my mother name and date of birth was erroneously mentioned in my service documents as **GOUSYA BHEGHAM** instead of **GOUSIA BEGAM** and Date of Birth as **06-02-1962** instead of **01-01-1963** as per Aadhaar card & Pan card.

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-336370-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# నిరంతర ప్రజా సేవకుడు నిరంజనుడు

- **మాజీ మంత్రిని విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదు**
- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్**

వనపర్తి టౌన్, మే 16 : ఓడినా.. గెలిచినా నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు, నిరంతర ప్రజా సేవకుడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి మాజీ మంత్రిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చి 18నెలలు పూర్తయినా రూ.18పైసల పని చేయలేదని ఎద్దేవా చేశారు. నియోజవర్గానికి రూ.1000కోట్ల పనులు రానున్నాయని ఊరించడమే పనిగా పెట్టుకొని ప్రజలను ఏ మార్చినట్లు ప్రతిపక్షాలను ఏమార్చాలని చూస్తే తగ్గేదే లేదని గుర్తు పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఉదయం లేస్తే నిరంజన్‌రెడ్డిని తిట్టాలని పనిగా పెట్టుకున్న మీకు నిరంజన్ రెడ్డి ఫోబియా పట్టినట్టుందని మిమ్మల్ని నిమ్స్ దవాఖానకు తరలించాలన్నారు. ఎన్నికలకు ముందు ఆరు చందమామలను దించుతా.. ఏడు సూర్యులను దించి అభివృద్ధి చేస్తా అని ప్రచారం చేసి గెలిచిన నువ్వు ఎన్ని వాగ్దానాలు అమలు పర్చారో ఏమాత్రం అభివృద్ధి చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఘాటుగా విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో, హైదరాబాద్ సచివాలయంలో కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు చేసిన ఆందోళన అందరికీ తెలుసని, ఆ వసూళ్లు చేసిన బ్రోకర్ ఎవరో కూడా ప్రజలకు తెలుసని, ఎన్నికల హామీలు అమలు చేయమంటే కారుకూతలు, కుక్క అరుపులు చేస్తున్నారన్నారు. కొంతమందిని కిరాయికి పెట్టుకొని అబద్ధపు విష ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు చేయిస్తున్నారన్నారు.

నియోజవకర్గంలో రైతులకు 400పశువులు ఇచ్చి వారి వ్యవసాయం నిలబెట్టిన గొప్ప మనిషి నిరంజన్‌రెడ్డి అని.. కానీ ఎప్పుడు కూడా బయటికి చెప్పుకోలేదని అది నాయకత్వ లక్షణమన్నారు. ఎవరికి సాయం చేసిన నీలాగా చెప్పుకోలేదని అలాంటి నాయకులు మా నిరంజనుడని అన్నారు. 2014లోనే పెద్దమందడి మండలంలో బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో గెలిచిందని దానిని గమనించి దుర్బుద్ధితో, దురాలోచనతో బీఆర్ఎస్‌లో చేరి అవకాశం కోసం కుట్రలు, అధికారం నిందారోపణలు చేసి రఘునందన్‌రావుతో ఉన్న స్నేహంతో అబద్ధపు ఆరోపణలు చేయించి విషం చిమ్మారని.. ఈ రోజు అదే రఘునందన్‌రావు 84ఎకరాల ఆసైన్డ్ భూములు అక్రమంగా పట్టా చేయించుకున్నాడని .. అక్కడ బట్ట కాల్చి మీదేనని బద్నాం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి డబ్బులు ఇచ్చి చిన్నారెడ్డికి వచ్చిన టికెట్ ఎత్తుకుపోయారని అన్నారు. గెలిచి కూడా ఈ రోజు వరకు హామీలు అమలు చేయకుండా లేకి కూతలు కూస్తున్నారని ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డారు. నీలాంటోడిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం అవుతుందన్నారు. ఎడాదిన్నర కాలంగా అవే నిందారోపణలు... అబద్ధాల ప్రచారాలు తప్పా ఏమి లేదని, సమయం వచ్చినప్పుడు కచ్చితంగా తాము సమాధానం చెప్పి తీరుతామన్నారు. నియోజకవర్గానికి నువ్వు ఎమ్మెల్యే అయిన తర్వాత ఒరగబెట్టింది శూన్యమని, ఊకదంపుడు ఉప న్యాసాలు, రిక్త హస్తాలు తప్పా ఏమి లేవని అన్నారు.

**అబద్ధపు హామీలు..**

ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఒక్క నెలలోనే పెబ్బేరు సంత 16ఎకరాలు కాదు 30 ఎకరాలు సంతకు ఇప్పిస్తా అంటివి ఎక్కడ పోయింది ఆ విషయం పెబ్బేరు ప్రజలకు చెప్పాలన్నారు. రేవల్లి మండలంలోని తల్పనూరు గ్రామాన్ని నాగర్‌కర్నూల్‌లో కలుపుతానని ఆచరణ సాధ్యం కానీ హామీ ఇస్తివి ఏమైందని ప్రశ్నించారు. ఎదుల మండలం నిరంజన్‌రెడ్డి సాధిస్తే నేను సాధించిన అని గొప్పలు చెప్పుకుంటూ నేటికి కార్యాలయం పూర్తిస్థాయిలో పనిచేస్తుందా లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎదుల రిజర్వాయర్ నుంచి నల్లగొండకు నీళ్లు తరలించడానికి రైతుల భూములకు నష్టం జరిగేలా కాంట్రాక్టర్లకు లాభం చేకూరేలా ప్రభుత్వం జీవో ఇస్తే నిద్రపోతున్నారా.. అని ప్రశ్నించారు. ఖిల్లాఘణపురం మండలంలోని గణపసముద్రం నీటి మునక రైతులకు రూ.12లక్షలు కాదు రూ.20లక్షలు ఇప్పిస్తా అంటివి ఏమైందని, కట్ట వెడల్పు సవరించి నీ అనుచరులకు అప్పనంగా ప్రభుత్వం సొమ్ము దోచిపె డుతున్నావు దీనిపై కూడా సమాధానం చెప్పాలన్నారు. పెద్దమందడి మండలం నా సొంతం అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతా వెల్టూరు మండలం చేస్తానని అంటివి ఏమైందని, గోపాల్‌పేట మండలంలో షాడో ఎమ్మెల్యేగా చెప్పుకుంటూ అధికారులపై పెత్తనం చేస్తూ సొంత ప్రయోజనాలు పొందుతున్న వాళ్ల గురించి ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. వనపర్తి పట్టణంలో దశాబ్దాల కల రోడ్ల విస్తరణ నిరంజన్‌రెడ్డి సాధిస్తే 10 శాతం పనులు పూర్తి చేయలేకపోవడం మీ అసమర్థత కాదా.. ఐటీ హబ్, పాలిటెక్నిక్ ఆధునీకరణ ఎంతవరకు వచ్చింది, రూ.160కోట్లతో మోడల్ హైస్కూల్ ఎక్కడ, ఇంటిగ్రేటెడ్ విద్యా సముదాయం ఎక్కడ, జర్నలిస్టులకు ప్లాట్లు ఇస్తామని మా నాయకుడిపై బురదచల్లి వాళ్లను మచ్చిక చేసుకొని నేడు వాళ్ల ఊసే ఎత్తడం లేదని ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

మేఘన్న సేన పేరిట రాత్రి , పగలు నీ గెలుపు కోసం పని చేసిన యువత నేడు అసంతృప్తిలో రగిలిపోతున్న విషయం మీకు తెల్వదా అని అన్నారు. ప్రభుత్వం మీది నువ్వు ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రికి సన్నిహితుడని చెబుతుంటావు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాని సొల్లు కబుర్లు ఎందుకు అని ప్రశ్నించినా.. సమాధానం లేదని అన్నారు. నియోజకవర్గాన్ని పలువురు మేధావులు ఎమ్మెల్యేలుగా పని చేశారని, ఒక్కొక్కరు అభివృద్ధిలో ప్రత్యేకత చూపెట్టారని, కొన్ని అభివృద్ధి పనులకు బ్రాండ్ అం బాసిడర్లుగా నిలిచారని గుర్తుచేశారు. వారిలాగా శాశ్వత అభివృద్ధి చేసి ప్రత్యేకత చాటుకోవాలే కానీ నిందలు మోపడం సరికాదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తుంటే వాళ్లకు ముఖం చాటేసి అసహనంతో నిరంజన్‌రెడ్డిని అడిపోసుకోవడం న్యాయమా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు స్టార్ రహీం, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

- **జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్**

గద్వాల, మే16 : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ధాన్యం కొనుగోలుపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం తేమ శాతం 17కు చేరగానే ధాన్యం సంచుల్లో నింపి లారీల్లో వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వారీగా గన్నీ బ్యాగులు, లారీల అవసరాన్ని ముందుగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌కు తెలియజేసి ప్రణాళికతో సరఫరా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వారీగా టోకెన్లు జారీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. గన్నీ బ్యాగులు, లారీల కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మేనేజర్‌కు ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా వాహనాలను వెంటనే తరలించాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని చెప్పారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను సమకూర్చాలని రవాణశాఖ అధికారిని ఆదేశించారు. ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపీఎంఎస్‌లో డాటా ఎంట్రీని వెంటనే పూర్తి చేసి, రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకొని అధికారుల వరకు ప్రతిఒక్కరూ బాధ్యతయుతంగా పనిచేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, పౌరసరఫరాల శాఖ అధికారులు స్వామికుమార్, విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియానాయక్, అదనపు డీఆర్‌డీవో నర్సింహులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**భద్రత పటిష్టంగా ఉండాలి**

ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ గది వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)ను భద్రపర్చిన స్ట్రాంగ్ గదిని కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. గద్వాల జిల్లాకు సంబంధించి ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ గదితో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ మల్లికార్జున అధికారులు కరుణాకర్, సురేశ్, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

అమరచింత, మే 16: ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 ఏడాదిలో ఇంటర్ విద్యను పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీ చేసేందుకు తమ కళాశాలలో ఖాళీగా ఉన్న బీఏ, బీకాం, బీఎస్సీ, ఇంగ్లిష్, తెలుగు మీడియంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దోస్తు వెబ్‌సైట్‌లో ఇప్పటికే దరఖాస్తులను స్వీకరిస్తున్నమన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 21వ తేదీ లోగా తమ దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

**హ్యాండ్లూమ్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి**

గద్వాలటౌన్, మే 16 : హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని టీఎస్‌సీవో ప్రత్యేకాధికారి రతన్‌కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వేదనగర్‌లో శుక్రవారం కోర్సుపై జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై టెక్నాలజీ కోర్సు విధి విధానాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో 60 శాతం సీట్లు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు. కోర్సు మొత్తం మూడేండ్లు ఉంటుందని, పదో తరగతి పాసైన వారికి మూడేళ్లు, ఇంటర్ పాసైన వారికి రెండేళ్ల కోర్సు ఉంటుందన్నారు. విద్యార్థులకు ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం స్టైఫండ్ రూ.2500, కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌డీసీ కింద రూ.5వేలు అందజేస్తుందన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ సంచాలకులు గోవిందయ్య, డీవో సుధారాణి, ఏడీవోలు ప్రియాంక, ఉపేందర్, చేనేత సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు వేసవి వేతనాలు చెల్లించాలి

అమరచింత, మే 16 : ఉపాధిహామీ కూలీలకు ఎనిమిది వారాలుగా పెండింగ్‌లో ఉన్న కూలిడబ్బులతోపాటు కేంద్ర ప్రభుత్వం వేసవిలో ప్రత్యేకంగా అందిస్తామన్న వేసవి వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పనులను చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి వేతనాలు, పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు చెల్లించడంలో ఈజీఎస్ అధికారులు నిర్లక్ష్యం చేస్తే కూలీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కూలీలు ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అమరచింత, మే 16: ఆత్మకూర్ మండలంలోని రేచింతల గ్రామంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లుగా ఆత్మకూర్ ఎస్సై నరేందర్ తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనదారులకు ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కల్పించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఊకచెట్టు వాగు నుంచి ప్రతి రోజూ రాత్రి పూట రేచింతల గ్రామానికి చెందిన హరీశ్‌రెడ్డి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు తెల్లవారు జామున తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకుని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. విచారణ చేసి ట్రాక్టర్ యాజమాని నర్సింహారెడ్డి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

అలంపూర్,మే 16 : అలంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తుంగభద్రా నది నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్టు శిక్షణ ఎస్సై కుమార్ తెలిపారు. తాండ్రపాడు నుంచి లింగనవాయి గ్రామానికి తరలిస్తుండగా ఒక ట్రాక్టర్‌ను, సింగవరం గ్రామ శివారులో మరొక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు వివరించారు.

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

వాహనదారులు ప్రతిఒక్కరూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం పట్టణ సమీపంలోని ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మదనాపురం, మే 16 : మదనాపురం మండలం దుప్పల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన 1999-2000 ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు లక్ష్మీనారాయణ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా తమకు విద్య బోధించిన గురువులు కుర్మన్న, రాంరెడ్డి, కరుణాకర్, సాయిలు, పుష్పలతను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వ్యక్తిపై కేసు నమోదు

ఖిల్లాఘణపురం, మే 16: వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై సురేశ్‌గౌడ్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన 17 ఏళ్ల బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ప్రేమ పేరుతో తన బైక్‌పై తీసుకెళ్లి మండలకేంద్రంలోని వివిధ చోట్ల తిప్పాడని బాలికల తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేశాడు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలి

గోపాల్‌పేట, మే 16 : మండలకేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంక్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు కాశీనాథ్, రాజు, సత్యనారాయణ ఉన్నారు.



గోపాల్‌పేటలో ఎంపీడీవో శంకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ ఎస్ నాయకులు

# పదోన్నతులు మరింత బాధ్యత పెంచుతాయి

- **ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి టౌన్, మే 16: పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచడంతోపాటు జీవన శైలిని మార్చేవిధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన రేవల్లి ఏఎస్సై మల్లయ్య, వీపనగండ్ల ఏఎస్సై చంద్రారెడ్డి, పెద్దమందడి ఏఎస్సై మహ్మద్ నయిమొద్దీన్, చిన్నంబావి ఏఎస్సై జయన్నలను శుక్రవారం ఎస్పీ అభినందించి పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధులపై నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు , గౌరవ మర్యాదలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేశ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయులు, పదోన్నతి పొం దిన ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పదోన్నతులు పొందిన ఎస్సైలను అభినందిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

**స్వచ్ఛమైన నీటితో ఆరోగ్యం పదిలం**

పెబ్బేరు, మే 16 : మనిషికి నీరు జీవనాధారమని.. స్వచ్ఛమైన నీటిని తాగితే ఆరోగ్యంగా మనుగడ సాధించవచ్చని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. శుక్రవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లెలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినరల్ నీటిలో లవణాలు, ఖనిజాలతో పాటు కాల్షి యం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయన్నా రు. జీర్ణక్రియను మెరుగు పర్చడమే గాకుం డా మూ త్రపిండాలను శుభ్రపరుస్తాయని, రక్తపోటును తగ్గిస్తాయని, ఎముకలను బ లోపే ం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్రతినిధులు రమేశ్, శ్రీనివాసరావు, ముజీబ్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

- **ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప**

గద్వాలటౌన్, మే 16 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డీఎంహెచ్‌వో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దోమ కాటు అనేక రోగాలకు కారకంగా నిలుస్తుందన్నారు. అందుకు పరిసరాలు, ఇంటి ఆవరణంలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లోనే డెంగీ దోమలు పెరుగుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మనం తాగే, తినే ప్రతి దానిపై మూతలు తప్పనిసరి ఉంచాలన్నారు. అలాగే దోమల వల్లే ప్రబలే రోగాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వ్యాధుల నివారణకు అధికారులు, వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అర్బన్ హెల్త్ సెంటర్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశలు పాల్గొన్నారు.

# డెంగీ నివారణకు కృషి చేయాలి

రాజోళి,మే 16: డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యుడు మధు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు డెంగీ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ, రంజిత్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరులో ర్యాలీ**

పెబ్బేరు, మే 16 : పెబ్బేరు పట్టణంలో శుక్రవారం అంతర్జాతీయ డెంగీ నివారణ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో పురవీధుల గుండా నినాదాలు చేస్తూ తిరిగారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవళిక, పీహెచ్‌ఎన్ లీలమ్మ, సిబ్బంది పార్వతి, రాజశేఖర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.




పెబ్బేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**గోపాల్ పేటలో డెంగీ నివారణ దినోత్సవం**

గోపాల్‌పేట, మే 16 : జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ చాంద్ పాషా ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ చేపట్టారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిద్ధగౌడ్, సుచిత్ర, నాగమణి, కౌసల్య ఆశలు పాల్గొన్నారు.

# 50 తులాల వెండి వస్తువులు వితరణ



వెండి వస్తువులు అందజేస్తున్న రావుల

పెబ్బేరు, మే 16 : పెబ్బేరులోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన లలితా త్రిపుర సుందరీదేవి అమ్మవారిని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. తన తల్లి రావుల పద్మమ్మ జ్ఞాపకార్థం 50 తులాల వెండితో తయారు చేయించిన శఠారీ, స్థాళీ, ఉద్ధరిని, అరివేని తదితర వస్తువులను అందజేసి మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి వడ్డే ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు కర్రెస్వామి, రాములు, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.